క్లుప్తంగా

తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళిక



అభివృద్ధిపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సాక్షి, భీమవరం: వేసవి దృష్ట్యా పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళికలను తయారుచేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. భీమవరం పట్టణ అభివృద్ధిపై సోమవారం రాత్రి మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే శ్రీనివాస్ తన క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో నిర్వహిస్తోన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లతో వెంటనే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శానిటేషన్ పరంగా ఎప్పటికప్పుడు శానిటేషన్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన పరిధిలలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. సమావేశంలో ఎంఈ త్రినాథరావు, డీఈలు తోట నారాయణరావు, విజయ్, ఏఈలు నవ్య, కృష్ణమూర్తి, శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

భూ రీ సర్వేతో మేలు

భీమవరం అర్బన్: రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని సర్వే ఆఫ్ ఇండియా టీమ్ డ్రోన్ పైలెట్ వి.ప్రసాద్ అన్నారు. భీమవరం మండలం తోక తిప్ప గ్రామంలో సోమవారం డ్రోన్‌తో భూముల రీ సర్వే చేసే కార్యక్రమం చేపట్టారు. మండల సర్వేయర్ జి.నాగబాబు, సర్పంచ్‌లు తిరుమాని శ్రీను, నాగిడి నారాయణస్వామి, తిరుమాని శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు బొమ్మిడి కొండరాజు, రామాని పండు, పంచాయతీ కార్యదర్శి కల్యాణి, వై. ప్రసాద్‌బాబు, గ్రామ సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతుల సమావేశం

సాక్షి, భీమవరం : ఈ నెల 18న ఉండిలో జిల్లా స్థాయి ఆక్వా రైతుల సమావేశం ఏర్పాటు చేసినట్టు రొయ్య రైతుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గాదిరాజు వెంకట సుబ్బరాజు చెప్పారు. ఆక్వా రైతులకు అండగా నిలబడిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు పెను భారంగా మారిన విద్యుత్ బిల్లులను తగ్గించే క్రమంలో 10 ఎకరాల్లోపు అర్హత కలిగిన రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ వర్తింపజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, సమస్య పరిష్కారానికి కృషి చేసిన అప్సడ కో వైస్ చైర్మన్ వడ్డి రఘురాంలకు తమ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఫిషరీస్, విద్యుత్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ.. అప్సడా కో వైస్ చైర్మన్ రఘురాంను సత్కరించనున్నట్టు సుబ్బరాజు వెల్లడించారు.

అర్హులందరికీ పథకాలు సీఎం జగన్ ఘనతే

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు
- కోపల్లె గ్రామంలో ఐదో రోజు గడపగడపకు మన ప్రభుత్వం



కోపల్లె గ్రామంలో లబ్ధిదారులకు పథకాల బ్రోచర్ అందిస్తున్న పీవీఎల్ నరసింహరాజు

కాళ్ల: పార్టీలు, కుల, మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోన్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిది అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం కోపల్లె గ్రామంలో ఐదో రోజు సోమవారం ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథ్ రాజు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నరాని చెప్పారు. ప్రజాబలం జగన్‌మోహన్‌రెడ్డికి ఉందని అన్నారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తున్నారని తెలిపారు. కాలనీవాసులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామన్నారు. గడిచిన నాలుగేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చారని, దీంతో తాము ధైర్యంగా ప్రతి ఇంటికీ వెళ్లగలుగుతున్నామని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు, కుట్రలు, కుతంత్రాలు పన్నినా 2024లో జననేత జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. ప్రతి ఇంట్లోనూ సంక్షేమ పథకలు పొందుతున్న వారు ఉన్నారని, ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఉండి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ప్రజలు ఎదురొచ్చి జగనన్నే మా భవిష్యత్ అని చెబుతున్నారని తెలిపారు. అవినీతికి తావు లేకుండా పథకాల లబ్ధి అర్హుల ఖాతాల్లో జమ చేస్తున్న ఏకైక సీఎం జగన్ ఒక్కరేనని వివరించారు. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. పరిపాలన ప్రజల వద్దకే తీసుకొచ్చేందుకు సచివాలయ వ్యవస్థను ప్రారంభించారని తెలిపారు. ప్రతి కుటుంబంలోనూ రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని గెలిపించి జగన్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. కోపల్లె గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీల వంటి పలు సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చాయని, వీటికి త్వరితగతిన పరిష్కారం చూపుతామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, పెనుమత్స విశ్వనాథ రాజు, కోపల్లె, కలవపూడి కాళ్ల సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామ కృష్ణంరాజు, పెనుమత్స దుర్గా ప్రసాద్ రాజు, సుంకర భోగేశ్వరరావు, గణేశ్న రాంబాబు, దంతులూరి కోటీశ్వరరాజు, మన్నే నాగరాజు, గోళ్ల వెంకట సత్యనారాయణ, సాగిరాజు హరి వర్మ, పెనుమత్స ఆంజనేయరాజు, గుండు నాగేశ్వరరావు, రుద్ర వెంకట్రావు, పెనుమత్స రంగరాజు, బుట్టా వెంకటేశ్వరరావు, బాషా, పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ముగిసిన యెహోవా యీరే సభలు



సభలో మాట్లాడుతున్న యూపీఏ మండల అధ్యక్షుడు సాల్మన్ రాజు

పాలకోడేరు: పెన్నాడ గ్రామంలోని పాలెం రోడ్డులో మూడు రోజులపాటు నిర్వహించిన యెహోవా యీరే సభలు సోమవారంతో ముగిశాయి. సభల్లో ముఖ్యఅతిథిగా యూపీఏ మండల అధ్యక్షుడు గోపే సాల్మన్ రాజు పాల్గొని మాట్లాడుతూ దేవుని పనిని నెరవేర్చిన వారు ధన్యులవుతారని ఉపదేశించారు. ప్రతిఒక్కరూ క్రీస్తు నామములో యెహోవాను స్తుతించాలని కోరారు. ఆరాధన గీతాలు, ప్రత్యేక ప్రార్థనలతో సభలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బైబిల్ మిషన్‌కు చెందిన ముఖ్య ప్రసంగీకులు డాక్టర్ జె.సామ్యూల్ కిరణ్, పీజే ప్రవీణ్ ఒనోసిం, డి.ఉజ్జీవం, పాస్టర్ వలవల సద్గుణ రాజు, సభల కన్వీనర్ వలవల కిరణ్ కుమార్, వలవల రాకడ సుగుణ, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సహాయం



బాధితులకు సహాయం అందిస్తున్న దృశ్యం

పాలకోడేరు: పెన్నాడలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బొడ్డు సువర్ణరాజు (సుభాన్) రత్తాలు కుటుంబానికి గ్రామ సర్పంచ్ చిల్లా అనూష రూ.5 వేలు, బియ్యం, నిత్యావసర వస్తువుల అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగి చిల్లా సత్యనారాయణ, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, నరసింహారావు, వార్డు మెంబరు బొడ్డు ఏసు, మురపాక వాసు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీల సీజ్



పోలీసు స్టేషన్ వద్ద నిలుపుదల చేసిన టిప్పర్లు

కాళ్ల: ఏలూరు జిల్లా వెంకటాపురం నుంచి అనుమతుల్లేకుండా పెద్ద ఎత్తున బొండు ఇసుక తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేసినట్టు కాళ్ల పోలీసులు సోమవారం తెలిపారు. ఏలూరు జిల్లాతో పాటు మండలంలో పెద్ద ఎత్తున బొండు ఇసుక వ్యాపారం సాగుతుంది. ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది దృష్ట్యా ఆకివీడు సీఐ గీతా రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అక్రమంగా బొండు ఇసుక తరలిస్తున్న ఆరు టిప్పర్లను సీజ్ చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేష స్పందన



భీమవరం 10వ వార్డులో జగనన్న స్టిక్కర్ అతికించిన వెంకటస్వామి



రాయకుదురులో జగనన్నే మా భవిష్యత్‌పై ప్రచారం చేస్తున్న దృశ్యం



పాములపర్రులో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు



ఆకివీడు 16వ వార్డులో ప్రచారం చేస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ హైమావతి

సాక్షి, భీమవరం: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి అన్నారు. స్థానిక 10వ వార్డులో మాజీ కౌన్సిలర్ కానుబోయిన వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య ఆధ్వర్యంలో జగనన్న మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడారు. వార్డులోని ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలను వివరించి జగనన్నకు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ త్రీటౌన్ కన్వీనర్ చెల్లబోయిన సూర్యప్రకాష్, మాజీ కౌన్సిలర్ నందమూరి ఆంజనేయులు, వైఎస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు భలే ఏసుబాబు, వార్డు కన్వీనర్లు బొచ్చ ధర్మ, సోమాధులు పైడిరాజు, బుద్ధరాజు రామకృష్ణ వర్మ, తోట శంకరం తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరం మండలంలో కోలాహలంగా

వీరవాసరం: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని 11వ రోజు సోమవారం మండల కేంద్రమైన వీరవాసరం, రాయకుదురు, మడుగు పోలవరం, నేలపోగుల, తోలేరు, అండలూరు, నవుడూరు, బలుసుగొయ్యలపాలెం, పంజా వేమవరం, చింతలకోటి గరువు, వీరవల్లి వారి పాలెం, తోకలపూడి, వడ్డిగూడెం, మత్స్యపురి, మత్స్యపురిపాలెం, తోకలపూడి, నందమూరి గరువు, పెరికిపాలెం, బొబ్బనపల్లి, మెంటేపూడి తదితర గ్రామాల్లో నిర్వహించారు. గ్రామ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఆధ్వర్యంలో కోలాహలంగా వాడవాడలా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు ప్రజలంతా మద్దతు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారాయణ, గడ్డం భారతి, చికెలే మంగతాయారు, పంజా ప్రసాదు, పోలిశెట్టి సత్యనారాయణ, పి.శివన్నారాయణ, నేతలు జ్ఞాన సుందరరాజు, గడ్డం భాస్కరరావు, బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి, నూకల కనకారావు, వేగేశ్న వర్మ రాజు, కోడే అప్పారావు, కోడే వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పండుగలా జగనన్నే మా భవిష్యత్

ఉండి: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం మండల వ్యాప్తంగా పండుగలా నిర్వహిస్తున్నారు. సోమవారం పాములపర్రులో పార్టీ గ్రామ అధ్యక్షుడు వర్రే పైడియ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు తాటిపట్టి పెదవీరప్ప, మాజీ సర్పంచ్ నక్కా చెన్నకేశవరావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన దానికంటే ఎక్కువగానే రాష్ట్ర ప్రజలకు లబ్ధిని చేకూర్చారని తెలిపారు. కార్యక్రమంలో మండల వలంటీర్ల కన్వీనర్ దానం విద్యాసాగర్, సచివాలయ కన్వీనర్‌లు చవ్వాకుల మహేష్, గృహసారథులు అనిపే మణమ్మ, దిడ్ల వెంకటరమణ, దానం సమాధానం, చీకటిపల్లి సుజాత, ఇంటి శాంతి, నక్కా కృప, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఉణుదుర్రులో నువ్వే మా నమ్మకం జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పథకాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నంరాజు నాగలక్ష్మి, ఎంపీటీసీ అల్లూరి మాధవి, జి.సుందర్‌కుమార్, పార్టీ గ్రామ అధ్యక్షుడు అంజిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడులో అపూర్వ స్పందన

ఆకివీడు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంకు ప్రతి ఇంటా అపూర్వ స్పందన వస్తోందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అన్నారు. స్థానిక 16వ వార్డులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఇంటింటా స్టిక్కర్లు అతికించి, పథకాలు అందుతోన్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకం అందిందన్నారు. ప్రభుత్వం పట్ల, సీఎం జగన్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చీఫ్‌విప్ పడాల శ్రీనివాసరెడ్డి, శిరపు శ్రీనివాస్, సందా కేశవరావు, ఇంటి సత్యనారాయణ, వల్లూరుపల్లి రవి, కర్రి రామ సాయి భీమేశ్వరరెడ్డి, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

గృహసారథులకు అభినందన

ఆకివీడు మండలం సిద్ధాపురం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జేసీఎస్ మండల అధ్యక్షుడు పుప్పాల పండు అన్నారు. గ్రామంలో సోమవారం గృహసారథులు, వలంటీర్లతో సచివాలయ హాలులో సమావేశం నిర్వహించారు. గ్రామంలో 1286 గృహాలుండగా 1060 గృహాలకు వెళ్లి పథకాల అమలుపై ఆరా తీసినట్టు పండు తెలిపారు. ఆయా గృహాల వద్ద జగనన్న స్టిక్కర్లను సంతోషంగా ఇళ్ల యజమానులే అంటించారని చెప్పారు. మళ్లీ, మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. మండలంలో మొట్ట మొదటి సారిగా జగనన్న స్టికర్, జగన్నకు మిస్‌డ్ కాల్ పూర్తి స్థాయిలో ఇచ్చిన గ్రామం సిద్ధాపురం అని ఆయన చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్.చిట్టిబాబు, మండల పరిషత్ వైస్ చైర్మన్ కిల్లి రామకృష్ణ, జంపన సత్యనారాయణరాజు, ఇందుకూరి నారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట సాగు మేలు



బంటుమిల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పాలకోడేరు: పంటకు పంటకు మధ్య కాలంలో నవధాన్యాలు పచ్చిరొట్ట సాగు చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని వ్యవసాయ శాఖ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అరుణ కుమారి పేర్కొన్నారు. బంటుమిల్లిలో సోమవారం ఏర్పాటుచేసిన మహిళా సంఘాలు, రైతుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పచ్చి రొట్టలు సాగు చేయడం వల్ల నేల గుల్లబారి, వానపాములు అభివృద్ధి చెందుతాయని, నీటి సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. పశువులకు గ్రాసం పచ్చి మేతగా ఉంటుందన్నారు. జీవ వైవిధ్యం పెరుగుతుందని, చీడ పీడలు తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో డివిజన్ ఇన్‌చార్జి స్వామి, మండల ఇన్‌చార్జి రవికుమార్ మహిళా సంఘాల సభ్యులు రైతులు పాల్గొన్నారు.

చేపల చెరువు లైసెన్సు హక్కునకు టెండరు-కమ్-బహిరంగ వేలం ప్రకటన

ప.గో.జిల్లా,కాళ్ళ మండలం, కాళ్ళ గ్రామంలో వేంచేసియున్న శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానం హక్కు భుక్తములో గల దిగువ సుదహరించిన చేపల చెరువునకు ది.28-04-2023 తేది శుక్రవారం ఉదయం గం.10.00 లకు దేవస్థానం వద్ద దేవదాయ శాఖ అధికారులసమక్షమున సదరు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే టెండరు-కమ్-బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి గల వారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వ.నెం.	భూమి ఉన్న గ్రామం	రి.సర్వే నెం.	విస్తీర్ణం	ధరావత్తు రూ.లు	లీజు కాలము
1	కాళ్ళ	108/6	0.58	5,000/-	3 సంవత్సరములు

పాట వరతులు: దేవస్థానం కార్యాలయం పనిచేయు వేళలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవలెను

గ్రామం: కాళ్ళ
తేది:17-04-2023

కె.శ్రీనివాసరాజు
కార్యనిర్వహణాధికారి

చేపల చెరువు లైసెన్సు హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలం పాట ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, [illegible] గ్రామంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామి మరియు శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానముల హక్కు భుక్తములో ఉండియున్న దిగువ ఉదాహరించు చేపల చెరువు సంబ G.O.Ms No.868 రెవెన్యూ ఎండోమెంట్స్ (దేవాదాయ), తేది.06-08-2003 ననుసరించి ది.01-06-2023 నుండి 31-5-2026 వరకు 3 సంవత్సరముల కాలమునకు లైసెన్స్ హక్కు పొందుటకు ది.28-04-2023 వ తేది శుక్రవారం ఉదయము గం.10:30 లకు [illegible] టెండరు – కమ్ – బహిరంగ వేలంపాట నిర్వహించబడును. [illegible]

క్ర. సం.	దేవస్థానం పేరు	భూమి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం యం.సెం.	ప్రథమ ధరావత్తు మొత్తం రూ.	కాలపరిమితి
1	శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం	[illegible]	29/1	4-06	70,000/-	ది.01-06-2023 నుండి ది.31-05-2026 వరకు
			29/2	0-15		
			29/1	2-32		
			29/2	0-24		
				6-77		
2	శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం	[illegible]	28/3	4-06	70,000/-	
			29/1/2	2-42		
				6-48		
			మొత్తం	13-25	1,40,000/-	

ముఖ్య షరతులు !

[illegible] ది.28-04-2023 వ తేది శుక్రవారం ఉదయం గం.10:00 [illegible] గం.10:30 [illegible]

గ్రామము : [illegible]
తేది : 17.04.2023

[illegible] ఫోన్ : [illegible]

ఎడ్యుకేషన్ ఇండియాతో ఎస్ఆర్‌కేఆర్ ఒప్పందం



ఎడ్యుకేషన్ ఇండియాతో ఒప్పంద పత్రాలను అందుకుంటున్న కళాశాల సిబ్బంది



ఉద్యోగాలు సాధించిన వారిని అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన, ఉన్నత విద్యారంగంలో అవకాశాలు మెరుగుపరిచేందుకు అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమం (ఐడీపీ) ఎడ్యుకేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం చేసుకుందని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు చెప్పారు. ఐడీపీ సీనియర్ ఏరియా మేనేజర్ పి.అనిల్ కుమార్‌కు సోమవారం ఒప్పంద పత్రాలను అందించారు. కళాశాల విదేశీ భాషా విభాగం అధిపతి బీహెచ్‌వీఎస్ లక్ష్మి మాట్లాడుతూ ఇతర దేశాల్లో ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులకు అంతర్జాతీయ ఇంగ్లిష్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, దీనికి ఐఈఎల్‌టీఎస్ పరీక్ష తమ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు ఐడీపీ సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. పరీక్ష మెటీరియల్ తీసుకొని అవసరమైన శిక్షణ కూడా ఫారెన్ లాంగ్వేజెస్ విభాగంతో పొందవచ్చని, ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఐఈఎల్టీఎస్ అసిస్టెంట్ మేనేజర్ ఎం.చైతన్య, కళాశాల ఐఈఎల్‌టీఎస్ కోఆర్డినేటర్ రమేష్ విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

18 మందికి ఉద్యోగాలు

కోర్ గ్రూప్ ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచి వేతనంతో వివిధ సంస్థల్లో ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.జగపతిరాజు అన్నారు. జిందాల్ స్టీల్స్ సంస్థలో రూ.6.5 లక్షల వార్షిక వేతనంతో గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజినీర్స్‌గా ఉద్యోగాలు పొందిన కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన 18 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులను సోమవారం అభినందించారు. ఆ వివరాలను ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌కు చెందిన 11 మంది, మెకానికల్ ఇంజినీరింగ్ నుంచి నలుగురు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్‌రంగరాజు, అధ్యాపకులు కె.ఆర్ సత్యనారాయణ, జీవీఎస్ పద్మారావు, కె.బ్రహ్మరాజు, బీఆర్‌కే వర్మ, డి.వెంకటపతి రాజు తదితరులు అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం

వీరవాసరం: ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు (బాబు) అన్నారు. శ్రీకృష్ణదేవరాయ నాటకళా పరిషత్, సేవాసమితి ఆధ్వర్యంలో రాయకుదురు లింగాకారం సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమన్నారు. మజ్జిగ, సబ్జా వాటర్, కూలింగ్ వాటర్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం, సర్పంచ్ గడ్డం భారతి, శ్రీ కృష్ణ దేవరాయ నాటక కళా పరిషత్ అధ్యక్షుడు గోపాలకృష్ణ, వైస్ ఎంపీపీ అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, గడ్డం భాస్కరరావు, గుడాల వెంకటేశ్వరరావు, తోట పెద్దిరాజు, అడ్డాల పుష్ప దుర్గా రమేష్, పోలిశెట్టి శివన్నారాయణ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

సాక్షి, భీమవరం: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం భీమవరం అగ్నిమాపక వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. వివిధ కూడళ్లు, విద్యా సంస్థల వద్ద జిల్లా అగ్నిమాపక సహాయాధికారి సీహెచ్ సూర్య ప్రకాశరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల నివారణ పద్ధతులపై డిమానిస్ట్రేషన్ నిర్వహించారు.

తగ్గిన అగ్నిప్రమాదాలు

ఆకివీడు : అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెరగడతంతో ప్రమాదాలు తగ్గినట్టు అగ్నిమాపక అధికారి నాగేశ్వరరావు చెప్పారు. మండలంలోని దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై సోమవారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కె.సుజాత, అధ్యాపకులు, విద్యార్థులకు కరపత్రాల్ని అగ్నిమాపక సిబ్బంది పంపిణీ చేశారు.

సమస్యల పరిష్కారానికి యూత్ ఫోర్స్ కృషి

సాక్షి, భీమవరం: అగ్నికుల క్షత్రియుల డిమాండ్ల సాధనకు కృషి చేయాలని అగ్నికుల క్షత్రియ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు చింతా రామకృష్ణ అన్నారు. యలమంచిలి మండలం కట్టుపాలెంలో జిల్లా అధ్యక్షుడు నాగిడి శ్యామ్ అధ్యక్షతన నిర్వహించిన యూత్ ఫోర్స్ జిల్లా కార్యవర్గ సమావేశం వివరాలను సోమవారం భీమవరంలో ఆయన వెల్లడించారు. అగ్నికుల క్షత్రియుల సమస్యల పరిష్కారానికి యూత్ ఫోర్స్ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం పాలకొల్లు నియోజకవర్గ అధ్యక్షుడిగా లంకే ధర్మరాజు, యలమంచిలి మండల అధ్యక్షుడిగా మల్లాడి ధర్మరాజులకు నియామక పత్రాలను అందజేశారు.

మోదీ పాలనకు చరమగీతం పాడదాం

ఉండి: మతోన్మాద శక్తులతో కలిసి దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోన్న ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వానికి చరమగీతం పాడదామని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ధ్వజమెత్తారు. సోమవారం ఉండి సెంటర్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించారు. కలిశెట్టి వెంకట్రావు, ధనికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో ఎనిమిది అర్జీలు

ఆకివీడు: తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎనిమిది అర్జీలు వచ్చినట్టు ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్ఎస్ శ్రీకర్ సోమవారం తెలిపారు. వీటి పరిష్కారానికి అధికారులకు బదలాయించామన్నారు.

18న భీమవరంలో ఇఫ్తార్ విందు

భీమవరం(ప్రకాశం చౌక్): రంజాన్ సందర్భంగా స్థానిక టౌన్ హాల్లో 18వ తేదీ సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. కమిటీ పెద్దలు, ముస్లింలు హాజరు కావాలని కోరారు.